ఆంధ్రప్రదేశ్ తెలుగు దినపత్రిక

www.epaper.nijamnews.in

# నిజం

చెపుతాం

సంచిక : 01 సంపుటి : 57 ఎడిటర్ : క్రాంతి కుమార్ 12 - 11 - 2024 మంగళవారం 4 పేజీలు వెల : 4/-

## ఏపీ బడ్జెట్ రూ.2.94 లక్షల కోట్లు

**అమరావతి ( నిజం ప్రతినిధి ) :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమైయ్యాయి. శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. 2.94లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆర్థిక సంవత్సరంలో మిగిలిన నాలుగు నెలల కాలానికి బడ్జెట్ ను ఆయన ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనం అంచున ఉందని తెలిపారు. అభివృద్ధి పథంలో నడిపించాల్సి ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. గత దుర్మార్గపు ప్రభుత్వ పాలనను ప్రజలు పాతరేసారని తెలిపారు. స్వామి వివేకానందుడి స్ఫూర్తిదాయకమైన మాటలతో తన ప్రసంగాన్ని ముగిస్తున్నట్లు ప్రకటించారు. “మనం ఎలా ఉన్నామో దానికి మనమే బాధ్యులం. మనం ఎలా ఉండాలనుకున్నా అలా మనల్ని మనం తయారుచేసుకునే శక్తి మనకుంది. మనం ఇప్పుడు ఉన్నది మన గత చర్యల ఫలితమైతే, భవిష్యత్తులో మనం ఏమి కావాలనుకుంటున్నామో అది మన ప్రస్తుత చర్యల ద్వారా ఖచ్చితంగా నిర్ణయించబడుతుంది. కాబట్టి ఎలా నడుచుకోవాలో మనం తెలుసుకోవాలి.” ఈ మాటలతో ఆయన బడ్జెట్ను గౌరవసభ ఆమోదం కోసం సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ ఇది. రూ.43,402 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ను మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వం రైతులకు పంటల బీమా అందించలేదని, వడ్డీలేని రుణాలు, భూసార పరీక్షలకు తాము ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వ్యవసాయ బడ్జెట్లో భాగంగా ‘పొలం పిలుస్తోంది’ కార్యక్రమానికి రూ.11.33 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. ఉద్యానశాఖకు రూ.3469.47 కోట్లు కేటాయించారు. భూసార పరీక్షలకు రూ.38.88 కోట్లు కేటాయించారు. అన్నదాత సుఖీభవకు రూ.4,500 కోట్లను వ్యవసాయ బడ్జెట్లో కేటాయించారు. వ్యవసాయ మార్కెటింగ్కు రూ.314.88 కోట్లు కేటాయించారు.



### బడ్జెట్ కేటాయింపు ప్రతిపాదనలు :

ద్రవ్య లోటు రూ. 68,743 కోట్లు , రెవెన్యూ లోటు రూ. 34,743 కోట్లు , రెవెన్యూ వ్యయం అంచనా రూ. 2.34 లక్షల కోట్లు , మూలధన వ్యయం రూ. 32,712 కోట్లు , జిఎస్ డిపి రెవెన్యూ లోటు 4.19% , ద్రవ్య లోటు 2.12% , వైద్య ఆరోగ్య శాఖకు రూ. 18,421 కోట్లు , గ్రామీణ అభివృద్ధి శాఖకు రూ. 16,739 కోట్లు , దీపం పథకానికి రూ. 895 కోట్లు , దీపం పథకం ద్వారా ఐదు లక్షల మందికి లబ్ధి , పాఠశాల విద్యాశాఖకు రూ. 29,909 కోట్లు , ఉపాధ్యాయులపై యాపుల భారం తగ్గింపు , గృహ నిర్మాణం రూ. 4012 కోట్లు , నైపుణ్యాభివృద్ధి శాఖ రూ. 12 15 కోట్లు , పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధికి రూ. 16,739 కోట్లు , జనవనరులకు రూ.16705 కోట్లు, ఉన్నత విద్యకు రూ. 2,326 కోట్లు , పట్టణాభివృద్ధి రూ.11, 490 కోట్లు , బీసీ సంక్షేమం కోసం రూ. 3907 కోట్లు , మైనార్టీ సంక్షేమం కోసం రూ. 4376 కోట్లు , ఇంధన రంగం - రూ. 8207 కోట్లు , పోలీస్ శాఖకు రూ. 8495 కోట్లు , స్త్రీ సంక్షేమం - రూ. 7557 కోట్లు, అటవీ పర్యావరణ శాఖ - రూ. 687 కోట్లు

### తల్లికి వందనం.. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం

ఎన్ని సవాళ్లు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో కృషి చేస్తామని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ‘తల్లికి వందనం’ పథకానికి నిధులు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చదివే 1-12వ తరగతి విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదనేది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్టు మంత్రి ప్రకటించారు. ఆ తర్వాత వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్ను సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభను ఎల్లుండికి వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. అలాగే 22 వరకు శాసనసభ సమావేశాలు జరుగుతాయని స్పీకర్ వెల్లడించారు.



## 51వ సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా

**న్యూఢిల్లీ అమరావతి ( నిజం ) :** దేశ అత్యున్నత న్యాయస్థానం 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. సోమ వారం ఉదయం 10 గంటలకు జస్టిస్ సంజీవ్ ఖన్నాతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్ లో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమ ంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, మాజీ సీజేఐలు డివై చంద్ర చూడ్, ఎన్వి రమణ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, మనోహర్‌లాల్ ఖట్టర్ తదితరులు పాల్గొన్నారు. సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే ఉంటారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ సంజీవ్‌ఖన్నా సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత, తన చిన్నాన్న జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా కూర్చొన్న కోర్టు గది నుంచి తన మొదటి రోజును ప్రారంభించారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించారు. ఢిల్లీలోని బరాఖంబా రోడ్‌లోని మోడ్రన్ స్కూల్‌లో పాఠశాల విద్యను పూర్తి చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా 1980లో ఢిల్లీ విశ్వ విద్యా లయం లోని క్యాంపస్ లా సెంటర్ నుంచి గ్రాడ్యుయేషన్ పట్టా తీసు కున్నారు. 1983లో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయ వాదిగా పేరును నమోదు చేసుకున్నారు. తీస్ హజారీ కాంప్లెక్స్‌లోని జిల్లా న్యాయస్థానంలో తొలుత ప్రాక్టీస్ చేశారు. 2004లో ఢిల్లీ ప్రభుత్వం



తరఫున నేషనల్ క్యాపిటల్ టెరిటరీకి స్టాండింగ్ కౌన్సెల్‌గా నియమితులయ్యారు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయ మూర్తిగా, 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితు లయ్యారు. 2019 జనవరి18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్‌గా సేవలు అందిస్తున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఎన్నికల బాండ్లను రద్దు చేయడం, ఈవీఎంలు విశ్వసనీయమైనవని ప్రకటించడం, 370 అధికరణ రద్దును సమర్థించడం, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం లాంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో జస్టిస్ ఖన్నా భాగస్వామిగా ఉ న్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా న్యాయమూర్తుల కుటుంబం నుంచి వచ్చారు. ఆయన తండ్రి జస్టిస్ దేవరాజ్ ఖన్నా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. చిన్నాన్న జస్టిస్ హన్సరాజ్ ఖన్నా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వ్యవహరించారు.

## ధైర్యం లేకపోతే రాజీనామా చెయ్యాలి : షర్మిల

**అమరావతి ( నిజం ప్రతినిధి ):** వైసిపి అధినేత జగన్ ఇప్పటికైనా తన పిచ్చితనాన్ని పక్కన పెట్టి అసెంబ్లీకి వెళ్లాలని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల హితవు పలికారు. జగన్ వైఖరిపై ‘ఎక్స్’ వేదికగా సోమవారం పలు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకుంటే వైసిపి శాసనసభా పక్షం మొత్తం రాజీనామాలు చేయాలని కోరారు. అసెంబ్లీ మీద అలగడానికో, మైకు ఇస్తేనే వస్తానని మారం చేయడానికో ప్రజలు మీకు ఓట్లేసి గెలిపించలేదని గుర్తించాలన్నారు. ఇంట్లో కూర్చొని సొంత మైకులో మాట్లాడేందుకు జగన్‌ను ఎమ్మెల్యేగా ఓటర్లు గెలిపించలేదన్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతామనడం మీ అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనమని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కు లేదని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని, మహిళలపై దాడులు ఆగడం లేదని అన్నారు. మరోవైపు ఇసుక మాఫియా రాజ్యమేలడం, బెల్టు షాపుల దందాను అరికట్టలేకపోవడం, 5 నెలల్లో ఒక్క ఉద్యోగం భర్తీ చేయకపోవడం వంటి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా గొంతుక అయ్యే అవకాశం వైసిపికి ప్రజలు ఇస్తే.. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తాననడం సిగ్గుచేటన్నారు. 1994లో కాంగ్రెస్ పార్టీ 26 సీట్లకే పరిమితం అయినా కుంగిపోలేదన్నారు.

## అన్ని శాఖలకు ప్రాధాన్యత : పవన్



**అమరావతి ( నిజం ప్రతినిధి ) :** ఆర్థిక ఇబ్బందులున్నా బడ్జెట్‌లో అన్ని శాఖలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం విజయవాడ,వత్సవాయి మండలం, వైసిపి కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నేతలు, సామాజిక వేత్తలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణానికి అందరూ కలిసి నడవాల్సిన సమయం ఇదన్నారు.

### ఈ ఆర్థిక సంవత్సరంలోనే ‘ఉచిత బస్సు’మంత్రి కె పార్థసారథి

ఈ ఆర్థిక సంవత్సరంలోనే మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, కూటమి ప్రభుత్వం ప్రజారంజక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని సమాచార, పౌరసంబంధాల, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

### అసెంబ్లీకి జగన్ రావాలి : మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

రహదారుల అభివృద్ధిపై జగన్ అసత్య ప్రచారం మానుకోవాలని ఆర్అండ్‌బి శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి హితవు పలికారు. టిడిపి, వైసిపి ప్రభుత్వాల పాలనాకాలంలో రహదారుల నిర్మాణం, అభివృద్ధికి కేటాయింపులు, నిధులు వ్యయంపై చర్చించేందుకు నిజాయతీ ఉంటే జగన్ అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు.

### వైద్య రంగానికి ప్రాధాన్యత : మంత్రి సత్యకుమార్

కూటమి ప్రభుత్వం విద్యారంగం తర్వాత వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని వైద్యారోగ్యశాఖ మంత్రి పి సత్యకుమార్ పేర్కొన్నారు. వైసిపి పాలనలో ఆరోగ్యశ్రీకి నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. గత ప్రభుత్వ బకాయిలను చెల్లించడంతోపాటు సేవలకు అవసరమైన నిధులను కూటమి ప్రభుత్వం కేటాయించిందన్నారు.

### మండలిలో నిలదీస్తాం : వైసిపి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

సార్వత్రిక ఎన్నికల్లో గొప్పగా ప్రచారం చేసుకున్న సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయించలేదని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. మండలిలో ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్, అమ్మకు వందనం, చేయూత, వసతి దీవెన, అన్నదాత సుఖీభవ పథకాలకు ప్రభుత్వం అరకొరగానే నిధులు కేటాయించిందని అన్నారు. ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయసులోపు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని చేసిన వాగ్దానాల అమలు చేయడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు.

### ఐఎఎస్‌లపై బెదిరింపులు శోచనీయం : ఎమ్మెల్సీ అనూరాధ

సప్త సముద్రాలు అవతల ఉన్నా తీసుకొస్తామని జగన్.. ఐఎఎస్‌లను బెదిరిం చేందుకు పూనుకోవడం శోచనీయమని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ పేర్కొన్నారు. ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్న విషయాన్ని మరిచి జగన్ సోషల్ మీడియాలో అసత్యాలను ప్రచారం చేస్తూ ట్వీట్లు పెడుతున్నారని అన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కలిసిన పేరాబత్తుల రాజశేఖరం

**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం ప్రతినిధి ) నవంబర్ 11 :** కూటమి బలపరిచిన తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, పట్టభద్రుల ఓటరు నమోదుకు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి గ్రాడ్యుయేట్స్ అందరికి అవగాహన కల్పించి నమోదు ప్రక్రియ వేగవంతముగా



చేస్తున్నాము అని నేటి వరుకు 2,60, 000 వేల ఓట్లు నమో దు అయ్యాయని చెప్పా రు. ఇచ్చిన అవకాశాన్ని బాధ్యత గా భావించి పని చెయ్యాలి అని నమో దు ప్రక్రియ అనుకున్న లక్ష్యానికి చేరువులో ఉందని అభినందించింది త్వరితగతిన అనుకున్న లక్ష్యం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు సూచించారు. ఈ సంద ర్భంగా పేరా బత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ తనకు పూర్తి



సహాయ సహకారాలు అందిం చిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల కూటమి గౌరవ ఇంచార్జ్ మంత్రులకు, మంత్రులకు ఎంపీలు, ఎంఎల్ఏ ,ఇంచార్జ్ లతో పాటు నేతలు, కార్య కర్తలు,నాయకులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐఏఎస్ శిక్షణలో క్షేత్ర స్థాయిలో అవగాహనా అత్యంత కీలకం : కలెక్టర్ పి.ప్రశాంతి



**తూర్పుగోదావరి జిల్లా ( రాజమండ్రి ) నవంబర్ 11...( నిజం న్యూస్ ) :** అల్ ఇండియా సర్వీసెస్ కు ఎంపికై శిక్షణ పొందుతున్న అధికారులు తమ శిక్షణలో భాగమైన క్షేత్ర స్థాయిలో కేస్ స్టడీ మరియు పరిశోధన కార్యక్రమం లో భాగంగా తూర్పు గోదావరి జిల్లా లో ఏడు రోజులు పాటు పర్యటించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.సోమవారం ఉదయం కల్కటర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తో శిక్షణ కు ఎంపికైన 10 మంది ఐఎఎస్ అధికారులు సమావేశం అవ్వడం జరిగింది. ఈ సమావేశంలో డి ఆర్వో టి శ్రీరామ చంద్రమూర్తి, జిల్లా నోడల్ అధికారి ఎన్‌వివిఎస్ మూర్తి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లడుతూ , ఇండియన్ అడ్మినస్ట్రేటివ్ సర్వీస్ లో నిర్ణయాలు తీసుకోవడంలో ఎంతో సమన్వయంతో వ్యవహరించాల్సి ఉంటుందని తెలియచేశారు. ఈ శిక్షణా కార్యక్రమం లో భాగంగా ఏడు రోజుల పర్యటన లో తొలిరోజు అధికారులతో సమావేశం , నగర అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక అమలు పై ఆరోగ్యం మరియు పారిశుద్ధ్య సమస్యలకు సంబంధించి సిబ్బంది, ప్రజలతో ముఖాముఖి సంభాషించడం ద్వారా అవగాహనా కల్పించడం జరిగింది. అనంతరం మున్సిపాలిటీ పాఠశాలను సందర్శించి పాఠశాల స్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడో రోజు మురికివాడలను కలిగి ఉన్న వార్డులను సందర్శించడం, వార్డు స్థాయి కార్యకర్తలతో సమావేశం, పౌరులు- పౌర కేంద్ర సేవలు, మురికివాడల అభివృద్ధి పథకాలు, పేదరికం మరియు జీవనోపాధి మొదలైన ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించనున్నట్లు ప్రశాంతి తెలిపారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై నిర్వహణ/.వ్యర్థాలను డంపింగ్ చేసే ప్రదేశాలలో పారిశుధ్య కార్మికులు, స్థానిక పౌరులతో పరిశీలనలు, పర్యావరణ-పర్యావరణ సంబంధిత సమస్యలపై కమ్యూనిటీ ముఖాముఖి సంభాషించనున్నట్లు పేర్కొన్నారు. సంస్థాగత కార్యకలాపాల తీరును గ్రామంలోని పాఠశాల, అంగన్‌వాడీ, పిహెచ్‌సి, పంచాయతీ కార్యాలయం మరియు ఇతర సంస్థల వంటి స్థానిక సంస్థలను సందర్శిస్తారని ప్రశాంతి తెలియ చేశారు. ఈ క్రమంలో మొత్తం వివరాలను విశ్లేషణ సామర్థ్యం కు మంచి అవకాశం అని స్పష్టం చేశారు. ప్రకృతి వైపరిత్యాలు, చేపడుతున్న చర్యలు పై అవగాహన, ప్రజలతో, గ్రామస్తులతో సమావేశమయ్యే ఏర్పాటు చెయ్యనున్నట్లు తెలిపారు. సామాజిక-ఆర్థిక మరియు వనరుల మ్యాప్‌లనుహా సామాజిక మ్యాప్‌ను రూపొందించిన తర్వాత ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చర్చించి విశ్లేషించి, సరిగ్గా డాక్యుమెంట్ చేయండం లో జిల్లా యంత్రాంగం అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టరు తెలిపారు.వికసిత భారత్, వికసిత ఆంధ్రప్రదేశ్ గ్రామాభివృద్ధి ప్రణాళిక , వికాసిత్ భారత్, అభివృద్ధి , నైపుణ్యం, వ్యవస్థాపకత, పౌరులకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సేవలు తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించిన బృందంలో పాల్గొన్న యువ ఐఎఎస్‌లు మన్నన్ సింగ్, అనురాగ్ బబెల్, ప్రియా రాణి, షాహీదా బేగమ్, పార్త్, కశీష్ భక్షి, స్నేహపన్న, జాదవ్ రావు నిరంజన్ మహేంద్ర సింగ్, తుషార్ నెగి, అతుల్ మిశ్రా లు ఉన్నారు.

# పేదల సంక్షేమం,రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ : మంత్రి సుభాష్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ( రామచంద్రపురం ) నవంబర్, 11..( నిజం న్యూస్ ) :** సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం పాల్గొన్నారు. ఈ సంధర్భంగా రాష్ట్ర బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేపథ్యంలో సందర్భంగ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వం లో కూటమి ప్రభుత్వం జనరంజకంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని వ్యాఖ్యానించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు కృషి చేస్తోందన్నారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటూనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధితోపాటు పేద ప్రజల సంక్షేమ మే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆమోద యోగ్యంగా బడ్జెట్ ఉందన్నారు .అసెంబ్లీలో రూ.2,94,427.25 కోట్లతో 2024-25 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఎస్సీల సంక్షేమానికి రూ.18,497 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.7, 557 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.39,007 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.4,376 కోట్లు, మహిళ, శిశు సంక్షేమానికి రూ.4,285 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. పోలీస్ శాఖకు రూ.8,495 కోట్లు, పర్యావరణం అటవీశాఖకు, రూ.687 కోట్లు నైపుణ్యాభివృద్ధి శాఖకు రూ.1,215 కోట్లు, యువజన, పర్యాటక శాఖకు 322 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,326, ఆరోగ్య రంగానికి రూ.18,421, పంచాయతీరాజ్ శాఖకు రూ.16,739, పట్టణాభివృద్ధికి రూ.11,490, గృహ నిర్మాణానికి రూ.4,012 కోట్లు, జల వనరుల శాఖకు రూ. 16,705 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య రంగానికి రూ.3,127 కోట్లు, ఇంధన రంగానికి రూ.8,207 కోట్లు, రోడ్లు, భవనాలకు రూ.9,554 కోట్లు, రాయితీ విత్తనాలకు రూ.240 కోట్లు, భూసార పరీక్షలకు రూ.38.88 కోట్లు, విత్తనాల పంపిణీకి రూ.240 కోట్లు, ఎరువుల సరఫరాకు రూ.40 కోట్లు, పొలం పిలుస్తోందికి రూ.11.31 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి రూ.422.96 కోట్లు కేటాయించడం పట్ల మంత్రి సుభాష్ హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థి దశ నుంచే బాలికలు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : పెదపూడి ఎస్.ఐ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ( పెదపూడి ) నవంబర్ 11..( నిజం న్యూస్ ) :** విద్యార్థి దశ నుండే బాలికలు, విద్యార్థినులు మహిళా చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని పెదపూడి ఎస్సై రామారావు పేర్కొన్నారు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కాకినాడ డి.ఎస్.పి శ్రీ రఘువీర్ విష్ణు ఆదేశాలపై మహిళా రక్షక్ టీం పెదపూడి మండలం గొల్లల మామిడాడ హై స్కూల్ వద్ద సోమవారం బాలికలకు మహిళా చట్టాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదపూడి ఎస్సై రామారావు మాట్లాడుతూ..పిల్లలను తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని వారికి మంచి పేరు తీసుకుని రాకపోయినా ఇబ్బంది లేదేమో గాని ఎట్టి పరిస్థితులలో చెడ్డ పేరు మాత్రం తీసుకురా వద్దని హితవు పలికారు. విద్యార్థులు తల్లిదండ్రులు మాట వినాలని కోరారు. మైనర్లను ప్రేమ పేరుతో వేధిస్తే పోస్కో యాక్ట్ కింద కేసులు నమోదు చేసి వారిపై రౌడీ సీట్లు ఓపెన్ చేస్తామని చెప్పారు.. అలాగే సమాజంలో పాఠశాలలు కళాశాలలు ఇతర ప్రాంతాల్లో జరిగే అసాంఘిక ఘటనల పట్ల అప్రమత్తంగా ఉంటూ పోలీసుల సహకారం పొందాలని ఎస్సై కోరారు.

# అసెంబ్లీలో కనిపించని శాసన సభ్యులు

**- గిరిజన ప్రజానీకానికి సమాధానం చెప్పాలి**

**- బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు**



**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా , పాడేరు నవంబర్ 11 :** ప్రజలు ఇచ్చిన పదవులు బాధ్యత అనుకోని" ఈ పదకొండు మంది శాసన సభ్యులు వాళ్ళ నాయకుడు రాష్ట్రానికి అవరసమా అనీ ప్రజలు అనుకునే రోజు దగ్గర్లోనే ఉందని బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు అన్నారు. ప్రజా సమస్యలు తీర్చే దేవాలయం అసెంబ్లీ,అనే ఆలోచన లేని వాళ్ళకు ఈ పదవులు అవసరమా అని, సమావేశం లో పాల్గొనక పోతే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేసారు, ప్రజా గొంతుకై అసెంబ్లీ లో గళం వినిపించాల్సిన శాసన సభ్యులు అసెంబ్లీ సమావేశం లో పాల్గొనక పోవటం శోచనీయం అన్నారు,రాష్ట్ర అభివృద్ధికి ఊతం ఇచ్చే బడ్జెట్ సమావేశం లో పాల్గొని గిరిజన ప్రాంతం అభివృద్ధికి కావాల్సిన నిధులు పై మాట్లాడాల్సిన అవసరం వున్నా నిమ్మకు నీరెత్తి నట్లు ఉండటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు, అసెంబ్లీ కి డుమ్మా కొట్టె అరకు, పాడేరు ఏంఎల్ఏ లు వారి గౌరవ వేతనం వదిలేస్తారా లేక తీసుకుంటారా అని ఏద్దేవ చేసారు,అసెంబ్లీ లో గళం వినిపిస్తామని ప్రగల్బాలు పలకడం,తీరా సమావేశం జరిగే సమయం లో అసెంబ్లీ లో పాల్గొనక పోవటం హాస్య స్పదంగా ఉందని అన్నారు, గిరిజన ప్రజలు, యువత శాసన సభ్యుల పై పెట్టుకున్న నమ్మకం వమ్ముచేసారన్నారు.అలాగే ఈ రోజు అసెంబ్లీ సమావేశం లో గిరిజన సంక్షేమం కోసం 7,557కోట్లు ,ఆరోగ్య శాఖ కు 18,421కోట్లు,పంచాయతీ రాజ్ శాఖ కు 16,739 కోట్లు వ్యవసాయం అనుబంధ శాఖ 1,855 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి కి ఊతం ఇచ్చేలా ఎన్డిఏ ప్రభుత్వ బడ్జెట్ ఉందని పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ , ప్రతినిధి ) అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు, నవంబర్ 11:** ఈ నెల 14 నుండి మూడు రకాల క్యాన్సర్‌లకు (ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్) స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. సోమవారం కలెక్టర్ చాంబర్ లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల గోడ పత్రికలను విడుదల చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్ సి డి సీడి 3.0 హౌస్ టు హౌస్ సర్వే చేసి 18 సంవత్సరాలు దాటినా ప్రతి పౌరునికి ఉచితంగా (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) పరీక్షలు చేయడం జరుగుతుందని, ఈ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. అందులో భాగంగా బిపి, షుగర్, హెచ్ బి పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 30ం సంవత్సరాల జనాభా (పురుషులు & మహిళలు) నోటి క్యాన్సర్, 30ం సంవత్సరాల జనాభా (మహిళలు మాత్రమే) రొమ్ము & గర్భాశయ క్యాన్సర్‌ల కోసం పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అసాధారణ కేసులను వైద్య అధికారులు పరీక్షించి మరియు అనుమానితులను మంగళవారాలు మరియు శుక్రవారాల్లో ఫాస్ట్ ట్రాక్ ఛానెల్‌తో ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్, కేజీహెచ్ కి సూచిస్తారని వివరించారు. ప్రతి ఒక్కరూ కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడంతో కాన్సర్ మహమ్మరిని ముందుగా గుర్తించి కాన్సర్ బారిన పడకుండా ఆరోగ్యంను కాపాడుకోవాలసినిదిగా కోరారు. ఈ కార్యక్రమ0లో జేసి డా. ఎంజే అభిషేక్ గౌడ్, డిఎంహెచ్ఓ డా. జమాల్ భాష, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఊలపల్లిలో వివేకానందుని గ్రంధాల ప్రదర్శన

**తూర్పుగోదావరి జిల్లా ( బిక్కవోలు ) నవంబర్ 11..( నిజం న్యూస్ ) :** కార్తీక మాసం సందర్భంగా సోమవారం బిక్కవోలు మండలం ఊలపల్లి శివాలయం వద్ద స్వామి వివేకానందకి సంబందించిన ట్రూత్ వివేకామృతం గ్రంథాల ప్రదర్శన నిర్వహించారు. బొద్దు అర్జున్, కాకి రమేష్, మిర్తిపాటి శివ రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్వామి వివేకానంద సందేశం విశ్వ మానవలికి స్ఫూర్తిదాయకం అని అన్నారు.



# రెడ్డి అప్పలనాయుడు కి జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ శుభాకాంక్షలు

**ఏలూరు నవంబర్ 11( నిజం పత్రిక ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజయవాడ రీజియన్ చైర్మన్ గా జనసేన ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్, మోడీ పశ్చిమగోదావరి జిల్లాల అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు నామినేటెడ్ పదవుల నియామకం లో భాగంగా సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజులపాటి గంగాధర్, అసోసియేషన్ సభ్యులు ఏలూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం రెడ్డి అప్పలనాయుడుని కలసి పూల బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు.



# పీజీఆర్ఎస్ కు 361 అర్జీలు

**- ప్రజల నుంచి వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**



**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం ప్రతినిధి ) నవంబర్ 11 :** ప్రతివారం ప్రజల నుంచి అందుతున్న అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చి సకాలంలో వరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్...జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణబీ జెడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణరావు, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ రామలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-361 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారింబడాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ బడ్జెట్ లో ఏముంది? ప్రపంచ బ్యాంకు అప్పులు తప్ప !! : దూసర్లపూడి రమణరాజు

**- ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ ప్రతిపక్షం..అసెంబ్లీలో తోసిరాజనడం నియంతృత్వం!!**

**( వివిధశాఖల బడ్జెట్ నిధుల నుండి ప్రభుత్వ భవనాల ఆస్తిపన్ను బకాయిలు రూ.660 కోట్లు విడుదల చేయాలి)**



**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం న్యూస్ ప్రతినిధి ) నవంబర్ 11:** 2024సార్వత్రిక ఎన్ని కల్లో ఇవిఎం లెక్కింపు ద్వారా అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా ఎన్నికైన ప్రజాస్వామ్యాన్ని గౌరవించి బాధ్యతా యుత ప్రతిపక్ష హెూదా లేకుండా చేయడం వలన పౌర అభిప్రాయా లు పూర్తి స్థాయిగా వికసిత ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రతిబింబించే అవకాశం ఉండదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య క్షేత్రంలో అధికారపక్షం కంటే ప్రతిపక్షం వాయిస్ కు ప్రధమ స్థానం వుంటేనే ప్రజలకు మేలు జరుగు తుందన్నారు. లేకుంటే నియతృత్వం వాటిల్లు తుందన్నారు. ప్రస్తుత కూటమి బడ్జెట్ లో ప్రపంచ బ్యాంకు అప్పు లు తప్ప మరేమీ కని పించడం లేదన్నారు. రాజధాని లేని రాష్ట్రా నికి కేంద్రంనుండి ప్రత్యేకనిధులు ప్రత్యేక హెూదా లేకుండా అప్పు లు పెంచే అమరావతి వలన ఆంధ్రా భవిష్యత్ అభివృద్ధి అడకత్తెరలో పోకచెక్కలా తయార య్యే ప్రమాదం ఏర్ప డుతుందన్నారు. కేంద్రంలో ఎన్ డి ఎ అధికారం ఏర్పాటుకు మూడవకాలుగా నిలిచి అధికారం నిలబెట్టిన ఆంధ్రాపార్టీలు రాష్ట్ర భవిష్యత్ కోసం రాజధాని నిర్మాణాన్ని కేంద్ర నిధులతో చేపట్టే ప్రణాళిక చేయక పోవడం దురదృష్ట కరమన్నారు. 5నెలల వ్యవధిలో 66వేల కోట్ల రూపాయల అప్పులు తెచ్చిన తీరు వలన ఏడాదికి లక్ష కోట్లు అప్పు తెచ్చే తీరుగా వుందన్నారు. గత ప్రభుత్వంలో అప్పులు వున్నాయని వాటికి తగ్గ తీరుగా నవరత్న పథకాలు నూరు శాతం అమలుకావడం జరిగిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రకటించిన పథకాలు ఆషాఢభూతి చందాన అమలులో ఆరు నెలలుగా అర అడుగు కూడా ముందుకు రాలేదన్నారు. ఫించను దారులకు అదనంగా వెయ్యి రూపాయలు నాలుగు నెలలకు ఒక సిలిండర్ ఇచ్చామని చెబుతున్న నేతలు నిత్యావసర మార్కెట్ వస్తువుల ధరలు వంద నుండి మూడు వందల కు పెరిగిన విషయాన్ని చెప్పడం లేదన్నారు. బడ్జెట్ లో ప్రభుత్వ శాఖలకు కేటాయించిన నిధుల నుండి స్థానిక సంస్థల్లో వున్న వాటి ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్ను బకాయి రాష్ట్ర వ్యాప్తంగా 2002 నుండి పేరుకుపోయిన 660 కోట్ల నిధులు జమ చేయించాలన్నారు.కాకినాడ కార్పోరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల ఆస్తివన్ను బకాయిరూ.49కోట్లు విడుదల చేయించాలన్నారు.

# యానిమేటర్ల తొలగింపులో కుట్ర కోణం ?!

**- యానిమేటర్లపై కుల వివక్ష చూపుతున్న నాయకురాలు**
**- తొలగించిన యానిమేటర్లను విధుల్లోకి తీసుకోవాలని కలెక్టర్కు వినతి**
**- ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ మహిళలపై ఎందుకు మీకు అంతా చిన్న చూపు ?**
**- యానిమేటర్ భవానీ పై విరుచుకుపడుతున్న నియోజకవర్గం ప్రజలు**

**కాకినాడ జిల్లా కాకినాడ,రూరల్ ( నిజం ప్రతినిధి ) నవంబర్ 11 :** కాకినాడ రూరల్ లో వివో ఏలుగా (యానిమేటర్లు)పనిచేసిన పదిమందిని కుల పరంగా తొలగించడం జరిగిందని మమ్మల్ని మళ్ళీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వివోఏలు అపర్ణ, రవణమ్మ కోరారు. కాకినాడ రూరల్ మండలంలో సుమారు 15 ఏళ్లపాటు విఏవోలుగా 10 గ్రామాల్లో పనిచేయడం జరిగిందని ఎలక్షన్ సమయంలో మూడు నెలలు ముందు యూనియన్ నాయకురాలు భవాని చేసిన కుట్రకి పది మంది ఉద్యోగాలు తొలగించడం జరిగిందని వారు వ్యాఖ్యానించారు. సోమవారం వారు జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం భవాని కుట్రకి బలైన మేము తిరిగి విధుల్లోకి తీసుకోవడం జరిగిందని, కుట్రలో భాగంగా ఆ బ్యాంకుల వారిని తీసుకువచ్చి కాకినాడ రూరల్ మండల సమైక్యలో సమావేశం ఏర్పాటు చేసి వారి వద్ద నుండి తగు బహుమతులు ఇప్పించి ఆ బ్యాంకుకు వెళ్లే లాగా చేసిన భవాని కుట్రకు మేము బలైపోయామని వారు పేర్కొన్నారు. అనంతరం విషయాన్ని తెలుసుకున్న అధికారులు మమ్మల్ని మళ్ళీ విధుల్లోకి తీసుకోవడం జరిగిందని, అయితే ఏడు నెలల పని చేయించుకుని జీతం అడిగినందుకు మరల మమ్మల్ని ఉద్యోగాల నుంచి తీసివేసి మా జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. నాలుగు నెలలు నుండి ఉద్యోగుల కోసం ప్రభుత్వ కార్యాలయలు, ఎమ్మెల్యే చుట్టూ తిరగడంతో విసుకుపోయామని చెప్పవచ్చారు. ఉద్యోగం ఇవ్వాలంటే వివోఓ సంఘం జిల్లా నాయకురాలకు ఒక్కొక్క రికీ రూ 2.లక్షలు చొప్పున తెచ్చుకోండి అని భవాని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. మా వద్ద అప్పటికే పలుమార్లు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు గుంజినట్లుగా వాళ్లు తెలియజేశారు. ఉద్యోగం ఇప్పించకపోవడం పోయి తిరిగి తన కోడలికి రమణయ్యపేట గ్రామంలో ఉద్యోగం వేయించుకోవడం జరిగిందని, ఆమె ఆ ఊరు కోడలు కాదు, కూతురు కాదని... అసలు ఆ గ్రామంతో సంబంధం లేని, ఆ గ్రామంలో సభ్యురాలు కానీ మహిళను తీసుకువచ్చి నిబంధనలకు విరుద్ధంగా సీసీ




పోస్టింగ్ ఇచ్చారని చెప్పారు. ఒకవైపు జిల్లా నాయకురాలు కోడలు, మరోక వైపు అగ్రవర్ణాలకు చెందిన మహిళ గనుక ఆమెకు ఆ పోస్ట్ ఇచ్చారని, మేము దళిత, బిసి వర్గాలకు చెందిన మహిళలను గనుక మమ్మల్ని ప్రతిరోజూ తిప్పించుకోవడం, బెదిరింపులకు గురి చేయడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున తమ ఉద్యోగాలు తమ ఇప్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గత 15 సంవత్సరాలుగా ఈ ఉద్యోగాన్ని నమ్ముకుని జీవిస్తున్న మాకు న్యాయం చేయాలని ప్రదేయపడ్డారు. ఈ కార్యక్రమంలో తొలగించిన వీవోఏఏలు కుమారి, రమాదేవి, లక్ష్మి, సత్య తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ సమావేశాల్లో జీవో నెంబర్ త్రీ ని పునరుద్ధరణ తీర్మానం చేయాలి

**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా ( నవంబర్ 11 ) :** అసెంబ్లీ సమావేశాలలో జివో నెంబర్ 3 పునరుద్ధరణ కి తీర్మానం చేసి, చట్టబద్ధత చేయాలని, ఎన్నికల్లో, అరుకు కి, వచ్చిన గౌరవ ముఖ్యమంత్రి కూటమి ప్రభుత్వం అదికారం వచ్చిన వెంటనే జివో నెంబర్ 3ను, పునరుద్ధరణ చేసి ఆదివాసీలను, న్యాయం చేస్తానని చెప్పిన మాటను, వెంటనే నిరుపించుకోవలని కోరుతూ, జీకే వీధి పెట్రోల్ బంక్ నుండి తహశీల్దార్ కార్యాలయం



వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో, గాలి కొండ ఎం పిటిసి, బుజ్జి బాబు, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ముర్ల చంటి బాబు, టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్,మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షుడు,వనపల సోమేష్ కుమార్, నీలకంఠం, రాజు, వైసిపి నాయకులు కొర్ర బాబి, గిరిజన సంఘం మండల నాయకులు గెమ్మెలి పరమేష్, రామారావు,జికెవీది వైఎస్ సర్పంచ్ రాంబాబు, పాల్గొన్నారు

# భీమేశ్వరస్వామిని దర్శించుకున్న ఎస్పీ దంపతులు

**కాకినాడ జిల్లా సామర్లకోట ( నిజం ప్రతినిధి ) నవంబర్ 11:** పంచారామ క్షేత్రంలో ఒకటైన సామర్లకోట శ్రీచాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామిని కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జిల్లా ఎస్పీ దంపతులకు ఆలయ ఈవో బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. కార్తీక మాస మహా పర్వదినాలు పురస్కరించుకుని జిల్లా ఎస్పీ సోమవారం సాయంత్రం ఆలయానికి చేరుకుని, స్వామివారిని,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం



లో స్వామి వారి,అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ నంది మండపంలో ఎస్పీ దంపతులకు వేద స్వస్తి పలికి తీర్థప్రసాదాలను అందజేశారు.

# కార్తీక సోమవారం వృద్ధులకు ప్రత్యేక భోజనాలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ( రామచంద్రపురం) నవంబర్ 11 ( నిజం న్యూస్ ) :** స్థానిక పాత బస్టాండ్ దగ్గర ఉన్న సుఖీ భవ చారిటబుల్ ట్రస్ట్ నందు కేవలం 10 రూపాయలకే ప్రతి రోజు వృద్ధులకు, దివ్యాంగులకు,నిరుపేదలకు వారు సంపూర్ణ భోజనాన్ని అందిస్తున్న సంగతి తెలిసిందే. కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని ఈ రోజు ప్రత్యేక భోజనాలు ఏర్పాటు చేసినట్లు సుఖీ భవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకన్న వెల్లడించారు. గత 5 సంవత్సరాలుగా ఈ ట్రస్ట్ ఆధ్వర్వంలో వృద్ధులకు, దివ్యాంగులకు 10 రూపాయలు తీసికొని నిర్విరామంగా భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఈసారి అన్న కేంటిన్ తెరిచినప్పటికీ సుఖీభవ ట్రస్ట్ నిత్య అన్న దానాన్ని ఆపకపోవడం విశేషం. అన్న కేంటిన్ ప్రారంభించిన దగ్గర నుంచీ సుఖీభవకు జనం తాకిడి పెరిగిందని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ మహత్తర కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సేవా కార్యక్రమానికి తమ వంతు చేయి అందిస్తారని నాగిరెడ్డి వెంకన్న తదితరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కురెళ్ళ సూర్య ప్రకాశం,దూళిపూడి ప్రభాకరరావు,సత్తి జైపాల్, జగ్గంపూడి కృష్ణ,యాగా దుర్గారావు,చోడాబత్తుల అచ్చయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుని మర్యాదపూర్వకంగా ఆశీర్వాదం తీసుకున్న రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 11 :** సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ నూతన చైర్మన్ గా నియమించబడిన కిడారి శ్రావణ్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాకు రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ ను ప్రగతి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని జీసీసిని మరింతగా అభివృద్ధి చేయడాని కృషి చేస్తానని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు

# వంచుల అరగడాపల్లి గ్రావెల్ రోడ్డు పనులు పునః ప్రారంభం

**గూడెం కొత్తవీధి ( నిజం న్యూస్ , ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా , నవంబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీలో ఎల్లవరం నుండి అరగడపల్లి వరకు గల గ్రావెల్ రోడ్డు పనులు స్థానిక గ్రామస్తులు పునఃప్రారంభించారు. ఎల్లవరం నుండి అరగడపల్లి వరకు గ్రావెల్ రోడ్డు మంజూరు అయి ఉన్నప్పటికీ, గతంలో ఎలక్షన్ కోడ్, ఇతర కారణాలవల్ల పనులు మధ్యంతరంగా ఆగిపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులను పదేపదే గ్రామస్తులు, స్థానిక సర్పంచ్, కూటమి నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేస్తుండటంతో ఎట్టకేలకు



సోమవారం మళ్లీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అరడా సత్తిబాబు, బి జానకిరామ్,బి. వెంకటరావు, ఎల్ గంగరాజు, బి పండు,గంగరాజు, కూటమి నాయకులు మధు, చిట్టి బాబు,సర్పంచ్ భర్త వనపల రాజేష్ పాల్గొని పనులను పర్యవేక్షించారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన గోదావరి తీరం

**తూర్పుగోదావరి జిల్లా ( అనపర్తి ) నవంబర్ 11..( నిజం న్యూస్ ) :** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కార్తీక సోమవార పూజలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి భక్తులు తెచ్చిన పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనపర్తి పాత ఊరు ఉమా రామలింగేశ్వర స్వామి బిక్కవోలు గోలింగేశ్వర స్వామి ఆలయం రంగంపేట పెదపూడి మండలంలో



స్వామివారని విశేష సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు.

# కురుపాం కు గిరిజన ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల ని తరలించండి

**పార్వతీపురం, నవంబరు 11 ( నిజం చెపుతాం ప్రతినిధి ) :** ప్రస్తుతం (కురుపాం) పార్వతీపురం కేంద్రం బెలగాం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాల భవనంలో నడుస్తున్న గిరిజన ఏకలవ్య పాఠశాల కురుపాం మండల కేంద్రం శివ్వన్నపేట ఏకలవ్య భవనం నిర్మాణం జరుగుతుంది పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టి పార్వతీపురం వసతి గృహంలో ఉన్న విద్యార్థులను తరలించాలి. గత ఏళ్ల నుండి నిర్మాణం చేవడుతున్నారు ఇంతవరకు విద్యార్థులను పంపించడం లేదు దీనిపై ఎన్నో సార్లు అధికారులకు సంఘాల నాయకులు విన్నపం చేశాం అయినా ఇప్పటికీ విద్యార్థులకు




పంపించడం లేదని ఆ పాఠశాల భవనంలో ఉండడం వలన విద్యార్థులకు చాలి చాలక రూములు సరైన మౌళిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు అని విద్యార్థి విద్యార్థులకు చదువుకోవడానికి అనేక సమస్యలతో ఉంటుందని కనుక కురుపాం కు ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు తరలించాలని అధికారులకు కోరుతున్నాము. గిరిజన విద్యార్థి సంఘం, గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు పల్ల సురేష్, ఆరిక చంద్రశేఖర్, ఊలక భూషణ్ తదితరులు కోరుతున్నారు.

# స్కూల్ లీడర్షిప్ ట్రైనింగ్స ఉపయోగకరం

**ఎంఈ వో 1 అసోసియేషన్ రాష్ట అధ్యక్షుడు సామల సింహాచలం**

**పార్వతీపురం, నవంబరు 11( నిజం చెపుతాం ప్రతినిధి ) :** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఆరు రోజులపాటు నిర్వహిస్తున్న స్కూల్ లీడర్షిప్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారులకు, హై స్కూల్ హెచ్ఎం లకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం అన్నారు. సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ స్కూల్ లీడర్షిప్ శిక్షణ కార్యక్రమాల్లో అంశాలు పాఠశాలల అభివృద్ధికి, అదే విధంగా నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాలకు సంబంధించి గజపతి నగరం బాలాజీ పాలిటెక్నికల్ కళాశాలలో ఈ శిక్షణ కార్యక్రమాలు చక్కగా జరుగుతున్నాయని, స్టేట్ రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరిస్తున్న రమేష్ కొండబాబు ఇంకా ఇతర రిసోర్స్ పర్సన్స్ చాలా చక్కగా అంశాలను విశ్లేషణతో అందిస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఎంఈఓ లుగా తాము కూడా ఈ శిక్షణలో పాల్గొని అనేక అంశాలపై అవగాహన చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అయితే భవిష్యత్తులో ఈ శిక్షణ కార్యక్రమాలను రెసిడెన్షియల్ పద్ధతిలో కాకుండా నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో జిల్లా కేంద్రాలలో నిర్వహించినట్లయితే శిక్షణార్థులకు



అనుకూలంగా ఉంటుందని, ఈ విషయాన్ని సమగ్ర శిక్ష ఎస్ పి డి గారికి కూడా తమ సంఘం తరఫున తెలియజేయడం జరిగిందని, ఇందుకు ఎస్పిడి గారు కూడా సానుకూలంగా స్పందించినట్లు ఎంఈఓ 1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం పేర్కొన్నారు.

# మహిళల భద్రత, రక్షణ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించిన జగ్గంపేట సిఐ వైఆర్కె

**కాకినాడ జిల్లా జగ్గంపేట ( నిజం చెపుతాం ప్రతినిధి ) : నవంబర్ 11 :** మహిళల భద్రత,రక్షణ పై సోమవారం ఉదయం జగ్గంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హై స్కూల్ హెచ్ఎం టీవీఎస్ రంగారావు అధ్యక్షతన జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు ఆధ్వర్యంలో ఉమెన్ పోలీస్, మహిళా రక్షక్ బృందాలతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట సీఐవైఆర్కె, జగ్గంపేట ఎంఈఓ-2 ఏ సుబ్రహ్మణ్యేశ్వర రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఫోక్సో చట్టాలు, మహిళా భద్రత మరియు రక్షణకు సంబంధించిన చట్టాలపై క్షుణ్ణంగా వివరించారు.అదే విధంగా విద్యార్థిని, విద్యార్థులకు ఏ విధమైన సహకారం కావాల్సిన డయల్ 100 లేదా జగ్గంపేట సీఐ 9440796529, ఎస్సై 9440796569 కు ఫోన్ చేసి మహిళా రక్షక్ సహకారం, సేవలు పొందవచ్చని తెలియజేశారు. ఇవి టీజింగ్ పై విద్యార్థులకు వివరించారు. తోటి విద్యార్థిని విద్యార్థుల పట్ల ర్యాగింగ్ కు పాల్పడడం చట్ట వ్యతిరేకమని అటువంటిది జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా ఆన్లైన్, సైబర్ మోసాలు, నేరాల పట్ల వివరించారు. ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్





వంటి వాటిలో ఫేక్ అకౌంట్లో వచ్చే మెసేజ్లకు ఏ ఒక్కరూ స్పందించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మీకు వాటి ద్వారా వచ్చే లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయరాదన్నారు. యువత అంతా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మీ యొక్క యువత సెల్ఫోన్లో ఆన్లైన్ గేమ్లు , బెట్టింగ్ ల జోలికి వెళ్ళరాదని సూచించారు. . మీరంతా కేవలం చదువుపై మాత్రమే దృష్టి సాధించి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. అదేవిధంగా మైనర్ బాలురు బైక్లను నడపవద్దని సూచించారు. మైనర్ బాల బాలికలు వాహనాలు నడిపితే చట్ట ప్రకారం తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మీ కుటుంబ సభ్యులు ద్విచక్ర వాహనం, కారులో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని మీరు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా మీ యొక్క హై స్కూల్ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నందున ఉదయం పాఠశాలకు వెళ్లేటప్పుడు పాఠశాల ముగిసిన తర్వాత తిరిగి మీ ఇంటికి చేరుకునే సమయంలో పూర్తిస్థాయిలో రోడ్డు భద్రత నియమాలు పాటించి, జాగ్రత్తగా వరుస మార్గంలో సర్వీస్ రోడ్డుకు పక్కనుంచి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం ఉస్మారా బేగం, సీనియర్ ఉపాధ్యాయులు ఎన్ కృష్ణ మోహన్, వి ఎస్ మూర్తి సుమారు 700 మంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వివేకానంద ఉద్యానవనంలో కార్తీకదామోదరునికి ఘనంగా"వనహారతి"

### ధనుర్మాసం నుండి కాకినాడ గణపతి పీఠంలోలక్షతులసి మొక్కల పంపిణీ



**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం ప్రతినిధి ) నవంబర్ 11 :** ప్రకృతిని మనం కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుందన్న జ్ఞానముక్తివైరాగ్యం కోసంకార్తీక మాసంలో వనపూజ వనహారతి వనభోజన సంస్కృతినిపూర్వీ కులందించగా సంస్కృతీసంప్ర దాయంగా ప్రకృతి పరమాత్మగా కులమతాలకు అతీతమైన సర్వాత్మక ఆరాధనగాఆచరిం చడం సనాతన సంప్రదాయమ ని కాకినాడ స్వయంభు భోగి గణపతిపీఠం పేర్కొంది. కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా జవహర్ వీధి లోని వివేకానంద ఉ ద్యాన వనంలోని ఉసిరిచెట్టు క్రింద ఉసిరికాయలతో రూపొందించిన శివలింగ స్వరూపానికి ప్రత్యేక పూజలు చేసి వనహరతితో ప్రత్యేక కార్యక్రమాన్ని శ్రీవారి సేవకులతో ఘనంగా నిర్వహించారు. ఆవు పాలతో స్పటిక శివ లింగాన్ని అభిషేకించి సామూహిక శివ సహస్ర నామపారాయణతో మంగళహార తులందించారు. పీఠం వ్యవస్థా పక ఉపాసకులు దూసర్లపూడి రమణ రాజు మాట్లాడుతూ పీఠం ఆధ్వర్యంలో ప్రథమసేవకురాలుసత్యలక్ష్మీ కాంతం నిరంతర లలితాదేవి ఆరాధనతో2008నుండి15 ఏళ్లపాటు ప్రతి సోమవారం స్వంతంగా పెంపకం చేసిన 86 వేల తులసి మొక్కలను వారానికి 108 వంతున వృక్ష ప్రసాదంగా పంపిణీ చేయడం జరిగిందని ఈ ఏడాది ధనుర్మాసం నుండి ప్రతిసోమవారం తులసి మొక్కలపెంపకం పునః ప్రారం భించి లక్ష తులసి మొక్కల వృక్ష ప్రసాద పంపిణీ పూర్తి చేస్తామని తెలిపారు. శ్రీవారి సేవా సమితి ఆధ్వర్యం లో జరిగిన శివారాధన అనంతరం ఆవుపాల అభిషేక తీర్థ ప్రసాద వితరణతో అల్పాహార సమారాధన జరిగింది

## బీజేపీ సంస్థగత నిర్మాణం, కార్యశాల కొరకు సభ్యత చేయాలనీ మండల కార్యకర్తలకు పిలుపు

### బీజేపీ మండల సంస్థగత ఎన్నికల అధికారి సాగెని సింహాచలం



**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 11 అల్లూరి సీతారామరాజు జిల్లా :** పాడేరు మండలం బీజేపీ కార్యాలయంలో బీజేపీ సంస్తాగత నిర్మాణం మరియు కార్యశాల కొరకు మండలం పదధికారులు సమావేశం జరిగింది . పాడేరు బీజేపీ మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమనికి ముఖ్యతిధిగా జిల్లా బీజేపీ సంస్థగత ఎన్నికల అధికారి పుట్టా గంగయ్య నిమించిన మండల అధికారి సాగెని సింహాచలం మరియు సహా అధికారి లకే అబ్బాయి దొర పాల్గొని పాడేరు మండలంలోగాలా ప్రతి బూత్ కమిటీ వేసి శక్తి కేంద్ర ఇంచార్జి నిమించి మండలం కమిటీ వేయాలని చెప్పడం జరిగింది. ఆ తరువాత మండలం కమిటీ ధ్వారా జిల్లా అధ్యక్షులుఎన్నిక చేయాలనీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమనికి బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుసా రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, పాడేరు అసెంబ్లీ నాయకుడు కుడుముల వెంకట రమణ, ముఖ్యమైన నాయకులు నాందోలి ఉమామహేష్, కురుసా లక్మయ్యా,పాంగి ఈశ్వరరావు, పాపిటి రాజు మరియు పాడేరు నాయకులు పాల్గొన్నారు.

# యలమంచిలి నియోజకవర్గంలో పర్యటించిన అఖిలగాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు.సబ్బారావు

### ఘన స్వాగతం పలికి,సాలువతో సత్కరించిన కశింకోట, యలమంచిలి మండల అధ్యక్షులు దూది.వీర్రాజు,కొసనం శ్రీనివాస్



**నూకేష్ ( నిజం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం లో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు.సుబ్బారావు పర్యటించారు.కశింకోట , యలమంచిలి అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దూది.వీర్రాజు,కొసనం.శ్రీనివాస్ ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం సాలువతో సత్కరించి గౌరవ మర్యాదలు చేశారు.జిల్లాలో తెలికుల కులస్తుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## మానవసేవే మాధవసేవ.. కలిసివుంటే కలదుసుఖం విజయదశమి 26వ వార్షికోత్సవ అన్నదానం సందర్భంగా.. ఆర్టీసి కాంప్లెక్స్ రైతుబజార్ కమిటీ





**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం ప్రతినిధి ) నవంబర్ 11 :** 26వవార్షికోత్సవం సందర్భంగా రైతు కమిటీని అభినందిస్తూ పౌర సంక్షేమ సంఘం అభినందన పత్రాన్ని అందజేసింది. ఈసందర్భం గా పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా రైతు మార్కెట్ లో వినియోగదారులకు ఏడాది పొడవునా ప్రభుత్వ సేవలందిస్తూ ఐకమత్యంగా పితాపు రం కాకినాడ రూరల్ సిటీ రైతులు వ్యాపారు లు రైతు బజార్ అధికా రులు సంయుక్తంగా విజయదశమి ఉత్సవ అన్నదానాలు భారీ ఎత్తున నిర్వహించడం ఆదర్శ ప్రాయమన్నారు. సిటీ ఎమ్మెల్యే ఆధ్వర్యం లో కూటమి ప్రభుత్వ హయాంనందు రైతు బజార్ ప్రగతి సాధన దిశగావృద్ధి చేసుకోవాల ని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రైతు ఎస్టేట్ అధికారి కృష్ణా రావు రైతులు రైతు కమిటీలు వ్యాపారులు స్థానిక గణేష్ ఆటో యూనియన్ నాయకు లు పాల్గొన్నారు.

## ఏలూరు మెడికల్ కాలేజ్ కు యల్లాప్రగడ సుబ్బారావు పేరు నామకరణం అభినందనీయం



**ఏలూరు నవంబర్ 11 ( నిజం పత్రిక ప్రతినిధి ) :** ఏలూరు మెడికల్ కాలేజీకి డా. యల్లాప్రగడ సుబ్బారావు పేరుగా ప్రకటించడం పట్ల,ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఏలూ రు కొత్తపేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ ,ఎల్లాప్రగడ జన్మించిన జిల్లాల్లోనే ఏర్పాటు చేసిన వైద్య కళాశాలకు ఆయన పేరును పెట్టడం సముచి తమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,సూచించిన వెంటనే ఆమోదించి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,వైద్య శాఖ మంత్రిసత్యకుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు

## మౌలానా కృషితోనే నేడు జాతీయ విద్యా దినోత్సవం : కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, నవంబర్ 11 :** భారత దేశపు మొట్ట మొదటి విధ్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్థాపించడానికి ఎంతో కృషి చేసారని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొ న్నారు. సోమవారం మౌలానా జన్మ దినాన్ని పురష్క రించుకుని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముస్లిం పెద్దలతో కలిసి ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్ పూల మాల వేసి నివాళులర్పి0చారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయన కృషిని గుర్తిం చడం ద్వారా ప్రతి ఏడాది వారి జన్మ దినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గా నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మౌలానా ఆజాద్‌గా అందరికి



పరిచితులైన అబుల్ కలాం పేరులో మౌలానా అంటే మాస్టర్ అని, ఆజాద్ అంటే ఉచితం అని అర్ధం చెప్పిన కలెక్టర్ ఆయన పెన్ పేరును ఆజాద్ అని పెట్టుకున్నారని విశ్లేసిం చారు . మైనారిటీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కే. పద్మలత ఎపిఎంఐపి పిడి బి.ఎ. రహీం, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ ఆడిటర్ అహమద్ మొహిద్దీన్, తితరులు పాల్గొన్నారు.

EDITOR : KRANTHI KUMAR , Published from Chaithanya publication, Vijayawada, Hyderabad , E-MAIL : Varshaspurthi@gmail.com , CELL NO : 9848581888